# వీధుల్లో నుండి జీవితంలోకి

రామా చంద్రమౌళి

ఇంకా సూర్యోదయం కాలేదు.

ఒకటే కుండపోత వర్షం మూడు రోజుల నుండి.

రోడ్లపై చినుకులు గుండుసూదుల్లా రాలి. మంచుతుంపరలా విచ్చుకుని పొగలా ఎగిసి ముసురుకుపోతున్నాయి.

జన సంచారం అసలు లేనే లేదు.

ఒకటీ అరా కారో బస్సో జర్ ర్‌మని ఉండీ ఉండీ దూసుకుపోతున్నాయి.

చుట్టూ దుకాన్లు ముడుచుకుని- మూసుకుపోయి నిద్రపోతున్నాయి.

ఆ వర్షంలో-

నడిరోడ్డుపై ఒంటరిగా ఒంటిపై చొక్కా లేకుండా సగం చిరిగి పిర్రలు బయటికి కనబడ్తున్న నిక్కరును వేసుకుని పన్నెండేండ్ల శివుడు ఊపిరి బిగపట్టుకుని పరుగెత్తుతున్నాడు.

తలపైనుండీ నీళ్ళు ముఖంపైకి దారలుగా కారుతున్నాయి.

నోటితో ఉమ్మేస్తున్నాడు- ఉమ్మేస్తూ పరుగెత్తుతున్నాడు. వేగంగా ఇంకా వేగంగా-

ఆలస్యమై పోతోంది.

"ఆలస్యమైతే నౌకరి పోతుంది."

పరుగు- పరుగు-

ఎందుకో చటుక్కున మౌలానా సాబ్ మెదిలాడు శివుని మనసులో. వెంటనే కడుపులో ఎవరో చేయిపెట్టి దేవినట్టయి-

"ప్చ్... పాపం" అనిపించింది.

కాని తప్పదు...

మౌలానా సాబ్‌ను విడిచి పెట్టక తప్పదు.

కన్నీళ్ళు వర్షపు ధారల్లో కలిసి ప్రవహిస్తున్నాయి ముఖంపై.

వెంటనే తల్లి గౌరమ్మ జ్ఞాపకమొచ్చింది. మొన్నటి దాకా ఎవరెవరి ఇండ్లలోనో పాచిపనులు చేసేది. ఇప్పుడు టి.బి వచ్చింది. ఒకటే దగ్గు. ఎడతెగని దగ్గు. దగ్గు తెరల్లోనుండి నాలుగేళ్ళ చెల్లెలు సీత ఆకలి ఏడుపు .

దగ్గులు... ఏడ్పులు... కన్నీళ్ళు... ఆకలి-

శివుని హృదయంలో వర్షం కురుస్తోంది.

పన్నెండేండ్ల శివుడు హృదయంనిండా ఎడతెగని వర్షంతో వర్షంలో పరుగెత్తుతున్నాడు.

మౌలానా సాబ్ సైకిల్ షాప్‌లో దొరికే రోజుకు మూడు రూపాయల జీతంతో ఏమిటి... ఏమిటి చేయాలి తను...

ప్రశ్నించుకుంటున్నాడు శివుడు ఓ వారం రోజుల నుండి.

ప్రశ్నించుకుని ప్రశ్నించుకుని-

తప్పనిసరై అన్నీ త్రెంచుకుని పరుగెత్తుతున్నాడు.

ఒకటి... రెండు ఐదు మైళ్ళు-

హోటల్ రోహిణీ- లాడ్జింగ్ అండ్ రెస్టారెంట్.

వర్షంలో తెల్లని మంచు భవనాల్లా తడిచి మెరుస్తూ-

హోటల్ ముందు ఆగి ఓ క్షణం సేపు-

భయమేసింది శివుడికి ఓ లిప్తకాలం

బయట ఎన్ని కార్లో ఎన్ని అందమైన పూల కుండీలో ఎన్ని గాజు తలుపులో లోపల నేలపై కోసి పరిచిన మబ్బు

> "సార్... మా అమ్మ మంగళ సూత్రాలమ్మి తెచ్చిన డబ్బు సార్ ఇది. ఈసారి ఈ ఉద్యోగం రాకుంటే ఇక ఆత్మహత్య చేసుకోవడమొక్కటే నాకు దిక్కు, ప్లీజ్ సార్. ఈ సారి మంత్రిగారితో చెప్పి ఎలాగైనా..."

తను లేకుంటే సైకిల్ షాప్‌లో మౌలానా సాబ్‌కు ఎవరు చేతికిందికి పని చేస్తారు. ఎవరు సైకిళ్ళకు గాలి కొడ్తారు. ఎవరు పంక్చర్లతుకుతారు- అసలే కళ్ళు కనబడక వెదుక్కునే మౌలానా సాబ్...

శివునికి ఎందుకో కళ్ళనిండా నీళ్ళుపొంగి-

పరుగెత్తుతూనే ఉన్నాడు.

గుండెల్లో నుండి దుఃఖం ప్రబద్దలైన అగ్నిపర్వతంలా తన్నుకొస్తోంది.

తునకల్లా ఎంత మెత్తని కార్పెట్లో.

గోడలు బంగారు పలకల్లా, మెట్లు వెండి దిమ్మెల్లా, ఇత్తడి తొట్లలో చెట్లు బంగారాన్ని పూస్తున్నట్లుగా-

తను కాలుపెడ్తే ఆ నేల ఆ కార్పెట్ ఆ హోటల్ మైలపడిపోతాయేమో ననుకున్నాడు శివుడు.

సరిగ్గా అప్పడే వర్షపు చలికి నిద్రమత్తు ఊపుకి జోగిపోతున్న గూర్ఖా ఉలిక్కిపడి "ఏయ్ క్యాహోనా... కోన్‌హై" అని అరుస్తూండగా.

"నే... నేను ... సప్లయర్ ఈరయ్యను..." అన్నాడు భయంతో తత్తరపాటుతో అదిరిపోతూ.

కౌంటర్లో కూర్చున్న మేనేజర్ బురదలో పొర్లిన పంది పొరపాటున ఇంట్లోకొస్తే పరమ అసహ్యంగా చూసినట్టు శివుని వంక చూసి కసురుకునేందుకు ఉద్యుక్తుడవుతూండగా.

వీరయ్య అనబడే శివుని తాలూకు సర్వర్ మెట్లుదిగి అటువైపు వచ్చి యాధృచ్ఛికంగా శివుని చూసి దగ్గరగా వచ్చి "అరెరె వచ్చావా బుడ్డోడా... దాదా..." అని కౌంటర్ దగ్గరకెళ్ళి "ఆ మూడో ఫ్లోర్‌లో నూటా ఒకటి నుండి ఎనిమిద్దాక చూసే బాలుడు రావట్లేదు గదండీ... సఫరైపోతున్నారు ప్యాసింజర్లు. అందుకని ఎవడైనా కుర్రాడుంటే సూడ్రా ఈరిగా అంటే ఇదిగో ఈడ్ని సూశానండి. నిన్న అయ్యగారితో చెప్పానండి అంతా. ఈపూట రమ్మన్నారు. ఎక్దం చాకులాంటి కుర్రాడండి..." అని సుదీర్ఘ సుత్తి వేస్తుండగా-

"ఊఁ సరే సరే తీసుకెళ్ళి ఆ దరిద్రపు వేషం మార్పించి డ్రెస్సేయించు పో" అని కసురుకున్నాడు మేనేజర్.

వీరయ్య మెట్లపై నడిపించుకుని మూడో ఫ్లోర్ మీదికి తీసుకు పోతూంటే స్వర్గారోహణ చేస్తున్నట్లుగా ఉక్కిరి బిక్కిరైపోయి "ఎంత బాగున్నదన్నా ఈ ఓటల్" అని కళ్ళు చికిలించాడు శివుడు. వీరయ్య జాలిగా కుర్రాడి వంక చూసి అమాయకంగా నవ్వి నిర్లిప్తంగా తలాడించి ఓ కర్ర సందుగాను తెరిచి ఎర్రని పెట్టెలో ఉన్న తెల్లని యూనిఫారంను, అదేరకం టోపీని, ఎదపై నక్షత్రాల మార్కులతో ఇత్తడి అక్షరాలున్న బిళ్ళనూ ఇచ్చి-

"ఇవ్వేసుకో" అన్నాడు.

ఆ బట్టలేసుకుంటూ సోలియర్ ఆర్మీ జనరల్ డ్రెస్‌ను అనుకోకుండా ధరిస్తే పొందే దివ్యానుభూతిని పొందాడు శివుడు.

బయట వర్షం కురుస్తూనే ఉంది.

వెంట నడిపించుకుని ఓ ప్రక్కన వరండాలో ఆగి నిలబడి- "అరే సిన్నోడా బాగా ఇనుకో. ఈ కొసనుండి ఆ కొసదాకా నూటా ఒక్కటినుండి నూటా ఎనిమిద్దాకా నీ గదులు. బెల్ కొట్టి పిలుస్తారు. వెంటనే ఇనయంగా ఎల్లాలి. ఏ సేటో సెప్తారు. ఒకడు మందు కావాలంటాడు. ఇంకోకడు బిర్యాని కావాలంటాడు. మరొకడు ఇంకేదో కావాలంటాడు అన్నీ ఒపిగ్గా తెచ్చి పెట్టాలి. అదిగో అటు చూడు. అది మిల్ట్రీ హోటల్. ఆడ బిర్యానికి నీకు పావలా కమిషన్. ఆ ప్రక్కదే మందుషాప్ సీసాకు పావలా దొరుక్కద్ది. ఇక వీళ్ళిచ్చేది నీ పనీ, వాళ్ళ ఇష్టం పో ఇగ-."

ఇంతలో బెల్ గర్ ర్ ర్‌మని ప్రాణం పోతూంటే అరచినట్టుగా మ్రోగింది- నంబర్ నూట మూడు కనబడ్తోంది గోడపై. శివుడు ఉరికాడు నూటా మూడుదిక్కు-

తలుపు చప్పుడు చేశాడు-

'కమిన్'

లోపలికడుగు వేశాడు.

"వచ్చావా నాయనా... ఒరే... కుర్రాడా ... నా తండ్రే ...రా"

ఫోం బెడ్‌పై బోర్లా పడుకుని దిండుపై దొర్లుతూ



బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ— ఆమె.

ఒంటిపై సక్రమంగా బట్టలు లేవన్న ధ్యాస ఉన్నట్టు లేదు. కాగా లేకున్నా ఫర్వాలేదులేనన్న నిర్లక్ష్యం కూడా ఉంది ముఖంపై. పైట లేదు, జాకెట్టు గుండీలూడి లేనట్టే ఉంది.

"ఒరే కుర్రాడు ఇట్రారా. ప్లీజ్... ఇదిగో ఇది తీసుకో..." పర్సుని బద్ధకంగా అందుకుని ఓ నోటుని తీసి ముద్దగా చేతిలో కుక్కి— " ఒక్క క్షణం సేపు ఈ కాళ్ళు పిసకరా... ప్లీజ్..."

ప్రక్కన బాత్ రూంలోనుండి నీళ్ళు చప్పుడు స్నానం చేస్తున్నట్టుగా అరికిడీ వినవస్తున్నాయి.

గుప్పిట్లోని నోటు వంక దొంగతనంగా చూశాడు. ఐదు రూపాయలు.

ఒళ్ళు జలదరించింది శివుడికి. ఐదు రూపాయలే.. ఇది వరకైతే రెండు రోజుల జీతం—

అప్పటికే లంగాను కాస్త పైకి లాక్కుని కాళ్ళను ముందుకు జరిపిందామె— అనూహ్యంగానే వృత్తిపరమైన ధర్మం శివుడి చేతులను ఆమె కాళ్ళపై ఉంచి పిసుకుతున్నాడు—

ఓ స్త్రీ కాళ్ళు ఒళ్ళు జలదరిస్తోంది. ఏమిటో తెలియని గగుర్పాటు— ఛీ కాళ్ళు పిసుకుతున్నాడు తను— అన్న హృదయాన్ని కోసే భావన...

"ఎలుగుబంటు లంజా కొడుకు ఒళ్ళంతా హూనం చేశాడు. మూడు వందల ముష్టులకు ముసలి ముండాకొడుకు నా ప్రాణాల్ని తాకట్టు పెట్టి" గొణుక్కుంటోందామె.

కాళ్ళు పిసుకుతున్నాడు శివుడు.

బయట వర్షం చప్పుడు ఇటు ప్రక్క బాత్‌రూంలో నుండి షవర్ చప్పుడు. క్రింద నేలపై పడి ఉన్న బ్రా. నలిగి వాడిపోయిన మల్లెపూలు ప్రక్క మీద అటు మూలకు ఖాళీ విస్కీ సీసా ముద్దగా నలిపేసేసిన ఆకుల పొట్లాలు.

ఈలోగా తలుపు చప్పుడైంది.

శివుడు ఉలిక్కిపడి నిలబడి—

ఆమె తలెత్తి చూచింది. చూచి నిర్లక్ష్యంగా "నువ్వు కానివ్వరా నాయనా.." అని 'అవి ఆ బ్యాగ్‌లో ఉన్నాయి' అంది.

ఆవచ్చిన వాడి ముఖం సొట్టలుబడ్డ డాంబర్ డబ్బాలా పరమ వికారంగా ఉంది. ఏమీ మాట్లాడకుండానే ఆమె తాలూకు తోలుపర్సు తెరుచుని మూడు వందల రూపాయల నోట్లనుజేబులో కుక్కుకుని "టిఫిన్‌కూడా ఇక్కడే లాగించేసావ్వెయ్" అని సకిలించి వెళ్ళిపోయాడు.

శివునికి ఎందుకో ఆమెపై జాలివేసి తనపై తనకే

మొదటిసారిగా అసహ్యమేసింది.

"ఇక చాల్లే నాయనా చచ్చి నీ కడుపున పుడతా" అని ఆమె అంటూండగానే బాత్ రూం తలుపు తెరుచుకుని ఆమె చెప్పినట్టుగానే నల్లగా ఎలుగ్గొడ్డులా ఉన్న ఓ లావుపాటి మనిషి బయటికొచ్చి "ఒరే కుర్రాడా... అర్జంటుగా వెళ్ళి ఓ హాఫ్ మెక్‌డవల్, బ్రెయిన్ క్రీ ఏమే నీకేటి కావాలి... అదేటంటుందో అదీ తేపో..." అని అతి నిర్లక్ష్యంగా ఓ వందరూపాయల నోటుని పైకి గిరాటేశాడు. ఆమె ఏదో అంటోంది.

శివుడు అనాలోచితంగానే "యస్సర్" అని బయటకు నడిచి—

శివుని మనసులో ఎందుకో ఏదో ఓ పరమ అసహ్యకరమైన మార్పేదో జరుగుతున్నట్టనిపించి అలా వర్షంలోకి చూస్తున్నాడు.

కాని—

పరుగుతీశాడు క్రిందకు.

వాన... వాన... వాన... వానలో ఉరకాలి .. తప్పదు.

ఉరుకుతున్నాడు.

పది నిముషాల్లో వర్షంలో పరుగెత్తుకుంటూ వస్తూ—

వరండాలోనే ఎప్పటినుంచో బజర్ మ్రోగుతోంది. మాటా ఒకటి.

చర్రున ఉరికాడు మాటా ఒక్కట్లోకి.

"ఏం రా లంజా కొడ్కా. ఎంతసేపు పిలవాలెబే... ఏడ చచ్చావ్..."

"ప్రక్క రూం వాళ్ళకు..."

"ఆ లంజెకు తొందరొచ్చిందా ... ఇటేను... ఎల్లి అర్జెంటుగా రోస్ట్ దోసె... రెండు ఇడ్లీ కాఫీ పట్రా పో... ఈడ ఉన్నట్లు రావాలె" హూంకరింపు.

లంజాకొడ్కు... లం...జ కొడ్కు.

శివుని హృదయంలో ఎక్కడో ఒక రవ్వ నిప్పంటు కున్నట్టనిపించింది.

"యస్సర్—" అని

సీసా ఇచ్చి బ్రెయిన్‌నిచ్చి మళ్ళీ పరుగు వానలో తనను తిట్టేందుకు వీళ్ళందరూ ఎవరు. ఎందుకు తిడ్తున్నారు. ఎందుకు జులుం చెలాయిస్తున్నారు తనపై—?

డబ్బు లిస్తారు... ఒకటి రెండు మూడు.

అందుకేనా?

డబ్బు లిచ్చి ఇష్టమున్నట్టు తిట్టి దబాయించి మనసును హింసించి—

వాన... వాన... వాన ఆలోచనల వాన... మెదడులో నిప్పులవాన.

—వానలో తడుస్తూ పరుగెత్తుతున్నాడు శివుడు.

గర్ ర్ ర్—

గర్ ర్ ర్—

అరుపులు... పిలుపులు—

నవ్వును పెదవులపై అతికించుకని ముందు టీపాయ్ పెట్టి పొట్లాలు విప్పి దోసెలు సర్ది—

"అదండీ విషయం మీరు అసలు నోట్లు యాభై వేలిస్తే మేం మీకు లక్షన్నర అవిస్తాం. మాశారుకదా తేడా తెలుసుకోడం బ్రహ్మ తరంకూడా కాదు"

"సరే రేపు మీరున్న చోటికి..."

అప్పుడు శివుని ఉనికిని గమనించి "ఓర్లంజకొడ్కా నువ్వున్నావిక్కడ పో గాడిదా..." అని ఓ రెండ్రూపాయల నోటుని చేతిలో కుక్కి—

అరుస్తున్నారెవరో మాటా అరునుండి...

లోపలికి పోతూంటే ఇంతకు ముందటి మాటా మూడు లోనుండి ఆమె సతీ అనసూయలా తయారై ముఖంపైన మూడు బొట్లతో శివుని ఎన్నడూ చూడనట్టు గంభీరంగా నడుస్తూ వెళ్ళిపోతూ.

శివుడు చటుక్కున్న మాట ఆరులోకి ఊరికాడు.

"సార్ మా అమ్మ మంగళసూత్రాలమ్మి తెచ్చిన డబ్బు సార్ ఇది. ఈసారి ఈ ఉద్యోగం రాకుంటే ఇక ఆత్మహత్య చేసుకోవడమొక్కటే నాకు దిక్కు. ప్లీజ్ సార్... ఈసారి మంత్రి గారితో చెప్పి ఎలాగైనా..." కళ్ళ నీళ్ళు పెట్టుకుని చెబుతున్నాడా యువకుడు. పెరిగిన గడ్డం కళ్లలో ప్రాణం.

"అబ్బబ్బా చాల్లేవయ్యా చాంతాడు భారతం... ఊ ఊ టిఫిన్ తెప్పియ్యి..." నవ్వు ఖద్దరు బట్టల వెకిలి నవ్వు—

"మీరే చెప్పండిసార్ ఏం కావాలో..."

"అలాగా వినరా ఒరే... ముందు ఓ ప్లేటు ఇడ్లీ, తర్వాత మంచి ఉల్లిపాయలతో ఓ రవ్వదోసె అటు తర్వాత ఓ ఉతప్పం ఫో"



## నమ్మకం

"నన్ను నమ్ము సుశీ. నేను టైపిస్టుతో తిరగటమే లేదు—" జాలిగా బతిమాలుకున్నాడు సుందరం.

"ఎలా నమ్మనండీ? నేన్నమ్మను" ఏడుస్తూ అంది భార్య.

"నాకు పెళ్ళి కాలేదంటే ఆ టైపిస్టు నమ్మి ఏడ్వదు. నేను దానితో తిరగటం లేదు మొర్రో అంటే నువ్వు నమ్మిచావవ్. ఇద్దరూ కల్సి ఎందులో నయినా దూకండి ఫోండి—" ఆవేశంతో అరిచాడు.

—వేదాల మురళి, వేణు

(హైదరాబాదు)

"మీకు సార్.." శివుడడిగాడు నిరుద్యోగిని.

"నాకాకలిగా లేదయ్యా..."

శివుడు ఎదుటి మనిషిలోని ఆకలిని కళ్ళల్లో పసిగట్టగలడు.

బయటికి నడిచాడు.

వాన... వాన... ఒకటే వాన.

వానలో పరుగెత్తున్నాడు.

వానలో తిరిగొస్తున్నాడు.

కాఫీలు టీలు దోసెలు.

బిర్యానీలు చికెన్ పలావ్‌లు.

మెక్‌డవెల్‌లు, కింగ్ ఫిషర్‌లు, నెపోలియన్ బ్రాందీలు.

నవ్వులు.. విషపునవ్వులు.

ఇత్తరాలు.. ఏంబేలు.. రారా సాలేలు.

రెండ్రూపాయలు, రూపాయి బిళ్ళలు.

నలిగిన నోట్లతో జేబునిండా భారం—

టిప్‌లు—

హోటల్ వరండాలో తనకు మాత్రమే కన్పించే కన్నీళ్ళు—

వాన... వాన...

ఉదయం నుండీ వానే.

మధ్యాహ్నం గడిచింది. వానే. ఎడతెగని వాన.


భోంచేసే తీరిక లేని పిలుపులు. అరుపులు, గాజులు గలగలలు... లంగాల సింగారింపులు.

మల్లెపూల ఘుమఘుమలు. కన్నీళ్ళ పన్నీళ్ళు—

సాయంత్రం కావస్తోంది.

తీరిక లేదు. జేబునిండుతుంది—

ఎవరు వస్తున్నారో... ఎవరు వెళ్తున్నారో





## తన్మయం

శోభనం గదిలోకి వచ్చిన భార్యతో

"ఈ రాత్రి కోసమని ఎన్నో రాత్రులు నిద్రలేకుండా గడిపాను పద్మా..." తన్మయంగా కళ్ళు మూసుకుంటూ అన్నాడు.

"కొంపతీసి ఇప్పుడు గుర్రుపెట్టి నిద్రపోరుకదా?" కంగారులో గభాల్న అడిగేసింది.

—జి.నాగరాజు (హిందూపురం)

చీకటి ముసురుతోంది—

అమ్మ జ్ఞాపకమొచ్చింది శివుడికి... ఎందుకో అమ్మ దగ్గు, చెల్లెలి ఆకలి ఏడ్పు. నీరసమైన "అన్నా" పిలుపు అప్పుడు గమనించాడు శివుడు.

మధ్యాహ్నం నుండి మాటా ఆరు రూం పలకడం లేదని.

బయట తాళం ఉందా అని చూశాడు. లేదు.

ఎందుకో గుండె దడదడలాడింది. కిటికీ సందుల్లోనుండి చూశాడు.

ఊహించినట్టుగానే ఫ్యాన్‌కు లుంగీతో ఉరి పోసుకుని

నిరుద్యోగి శవం వ్రేలాడుతూ—

కెవ్వున అరిచాడు శివుడు. హోటల్ హోటలంతా అదిరిపోయింది.

తర్వాత కళ్ళు తెరిచేసరికి—

హోటల్ నిండా నిశ్శబ్దం...

గాలినిండా పోలీసుల వాసన.. విస్కీల వాసన...

టకటకలు— పకపకలు—

వర్షం కుర్వుస్తూనే ఉంది.. ఏకధారగా..

శివుడు వానలో తడుస్తూ అతి నెమ్మదిగా బయటికొచ్చి పడమటి దిక్కు చూశాడు.

ఆకాశం ఎర్రగా చినుకుల్లో తడుస్తోంది.

యూనిఫారం విప్పి.

చిరిగిన నిక్కరుని వేసుకుని

పరుగు లంకించుకున్నాడు వానలో.

సువిశాలమైన మహా నగర వీధుల్లో కుండ పోత వర్షంలో పరుగు.... పరుగు..

దగ్గుతూ తల్లి..

అరుస్తూ చెల్లి...

అక్కడే యూనిఫారం నిక్కరు జేబులోనే ఉండి పోయిన టిప్స్ బాపతు చిల్లర రూపాయల జ్ఞాపకం—

పరుగు... పరుగు ఎడతెగని పరుగు.

చీకటి పడ్తోంది.

చేరిపోవాలక్కడికి—

గుడిసె ముందాగి ఎగశ్వాసతో అదిరిపడ్తున్న శరీరంతో—

మౌలానా సాబ్ పంక్చర్ చేసి ఒంటరిగా గాలి కొట్టేందుకు పంపునందుకోబోయి కళ్ళద్దాలు జారిపడి.

చటుక్కున కళ్ళజోడు అందించి పంపును చేతిలోకి తీసుకున్నాడు శివుడు.

"కహా గయే బేటే సుబేసే" అంటున్నాడు మౌలానా సాబ్ ఆప్యాయతతో.

శివునికి మాట రావడం లేదు. ఎగిసెగిసి తన్నుకొచ్చే దుఃఖంలోనుండి కన్నీళ్లొస్తున్నాయి.



